క్లుప్తంగా

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ



పుస్తకాలను అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్ గ్రంథాలయానికి 2018–19 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కుంట రమేష్ మాట్లాడుతూ.. మోడల్‌స్కూల్ గ్రంథాలయానికి పూర్వ విద్యార్థులు రూ.15వేల విలువగల పోటీ పరీక్షల పుస్తకాలు, స్టడీ చైర్స్ బహూకరించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తుల లోకేష్‌గౌడ్, ధనుంజయ్‌గౌడ్, ఉపాధ్యాయలు ఎం.రమేష్, కరియప్ప, మానసవీణ, కర్ణాకర్, నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్

తుంగతుర్తి : మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న లింగ వివక్షత, దౌర్జన్యాలను ప్రతిఒక్కరూ విడనాడాలన్నారు. స్త్రీ, పురుషుల మధ్య తేడాలు చూపించవద్దన్నారు. కార్యక్రమంలో కాసా కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ ఝాన్సీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, ఏఈఓ లక్ష్మీప్రసన్న, కాసా సభ్యులు మంగమ్మ, ప్రమీల, మల్లమ్మ, ధనమ్మ, నర్సయ్య, మధుసూదన్, లింగన్న మనోజ్, భద్రు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా అశోక్‌యాదవ్



నియామకపత్రం అందజేస్తున్న రామ్మూర్తి

నూతనకల్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పసుల అశోక్‌యాదవ్ బీసీ విద్యార్థి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంఘం కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తిగౌడ్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం అశోక్‌యాదవ్ మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు 60శాతం సీట్లు కేటాయించాలని, జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని కోరారు.కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్యయాదవ్, పేర్ల దిలీప్, నాగయ్య, సైదులు పాల్గొన్నారు.

మృతికి సంతాపం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్ తల్లి, రైతుబంధు సమితి సభ్యురాలు మేఘమాల(62) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. దీంతో ఆమె మృతికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమేష్‌గౌడ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామచంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ సునీతారామలింగయ్య, ఎంపీటీసీ పద్మశ్రీనివాస్, వీరపాపయ్య వేర్వేరుగా నివాళులర్పించి సంతాపం తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

అర్వపల్లి/మద్దిరాల : నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం, మద్దిరాల మండలాల్లో నేడు (గురువారం) ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో భాగంగా పర్యటించనున్నట్లు జాజిరెడ్డిగూడెం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమేష్‌గౌడ్, మద్దిరాలలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మురుగుగుంత పూడ్చివేత



సాక్షి ఎఫెక్ట్..

గుంతను పూడ్చివేసిన అధికారులు

చివ్వెంల : మండల పరిధిలోని వాల్యతండాల్లో ఇళ్ల మధ్యన నిలిచిన మురుగునీటిని అధికారులు తొలగించి మట్టితో చదును చేశారు. మంగళవారం సాక్షిలో 'పేరుకుపోతున్న చెత్తాచెదారం'అనే కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు బుధవారం మురుగుగుంతను మట్టితో పూడ్చి చదును చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ శిరీష, పంచాయతీ కార్యదర్శి సీహెచ్, మధు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌కిట్లు ఇప్పుడైనా వచ్చేనా!

- పాఠశాలలకు మూడేళ్లుగా నిలిచిన సరఫరా
- విద్యార్థినులకు తప్పని ఎదురుచూపులు
- పట్టించుకోని అధికారులు



హెల్త్‌కిట్‌లో ఉండే వస్తువులు

నాగారం : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందించే హెల్త్‌కిట్లు మూడేళ్లుగా రాకపోవడంతో విద్యార్థులకు ఎదురుచూపులు తప్పడం లేదు. చివరగా 2019 డిసెంబర్‌లో విద్యార్థులకు హెల్త్‌కిట్లను అందజేశారు. తరువాత 2020 మార్చిలో కరోనా కారణంగా పాఠశాలలు మూతపడటంతో విద్యార్థులకు అందించే ఆరోగ్య పరిరక్షణ కిట్ల సరఫరా నిలిచిపోయింది. ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నా నేటికి విద్యార్థులకు హెల్త్‌కిట్లు రాకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ విద్యాసంవత్సరంలోనైనా వాటిని అందిస్తారని బాలికలు భావించారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థులు ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారే ఉన్నారు. దీంతో వారికి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం 2018–19 విద్యా సంవత్సరం నుంచి 7వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థినులకు ఆరోగ్య పరిరక్షణ కిట్లను ప్రభుత్వం అందజేస్తుంది. ఈ హెల్త్‌కిట్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి పంపిణీ చేయాల్సి ఉండగా ఈ పంపిణీ ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంతో విద్యార్థులకు ఎదురుచూపులు తప్పడం లేదు.

మూడేళ్లుగా అందని కిట్లు..

ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు మూడు నెలలకు ఒకసారి ఏడాదికి 4సార్లు (వేసవి సెలవుల్లో కూడా) జూలై, అక్టోబర్, జనవరి, ఏప్రిల్ నెలల్లో హెల్త్‌కిట్లను పంపిణీ చేయాల్సి ఉంది. కానీ 2020 జనవరి నుంచి నేటి వరకు విద్యార్థులకు ఆరోగ్యపరిరక్షణ కిట్లు అందలేదు. మండలంలో 14గ్రామపంచాయతీలు ఉండగా వీటి పరిధిలో 1 ప్రాథమికోన్నత, 1 ఆదర్శ పాఠశాల, 1 కేజీబీవీ, 6 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో సుమారు 1,165 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు.

కిట్లలో ఉండే వస్తువులు..

ప్రభుత్వం బాలికల ఆరోగ్య సంరక్షణకు అందించే హెల్త్‌కిట్‌లో 11రకాలైన వస్తువులను పంపిణీ చేస్తుంది. వాటిలో పతంజలీ, డాబర్, జాన్సన్ అండ్ జాన్సన్, ఐటెక్స్ వంటి కంపెనీలకు చెందిన బ్రాండెడ్ వస్తువులు, మూడు ఒంటి సబ్బులు, మూడు బట్టల సబ్బులు, ఒక టూత్‌బ్రష్, కొబ్బరినూనె బాటిల్, షాంపు బాటిల్, టూత్‌పేస్ట్, శానిటరీ న్యాప్కిన్స్, పౌడర్‌డబ్బా, బొట్టుబిళ్లలు, ఒక దువ్వెన, రెండు రబ్బర్లు, రెండు రిబ్బన్లను పొందుపర్చి హెల్త్‌కిట్‌గా బాలికలకు అందిస్తారు.

కిట్లు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం



"ప్రభుత్వం అందించే ఆరోగ్య పరిరక్షణ కిట్లు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాము. ఆరోగ్య పరిరక్షణ కిట్లు మూడు నెలలకు ఒకసారి పంపిణీ చేయాల్సి ఉండగా గత మూడేళ్లుగా నుంచి పంపిణీ చేయడంలేదు. సకాలంలో ఆరోగ్యపరిరక్షణ కిట్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– ఎస్‌కె.అస్లాతబసుం, విద్యార్థిని, మోడల్‌స్కూల్ పసునూర్

హెల్త్‌కిట్లు రాగానే పంపిణీ చేస్తాం



"విద్యార్థులకు అందించే ఆరోగ్య పరిరక్షణ కిట్లు ప్రభుత్వం నుంచి మంజూరు కాలేదు. హెల్త్ కిట్లు మూడేళ్లుగా పాఠశాలలకు రావడంలేదు. ఈ విద్యా సంవత్సరమైనా ప్రభుత్వం నుంచి హెల్త్‌కిట్లు వస్తే వెంటనే విద్యార్థులకు అందజేస్తాము.

– బి.బాలునాయక్, ఎంఈఓ, నాగారం

రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఆత్మకూర్–ఎస్ : రైతులందరికీ బ్యాంకు రుణాలు మాఫీ చేసి, కొత్త రుణాలు ఇవ్వాలని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ పుష్పకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటిపోతున్నప్పటికీ రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచలేదని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి బ్యాంకు రుణాలు మాఫీ చేసి విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. నీటి సరఫరాను బట్టి, వాతావరణాన్ని బట్టి ఏ ప్రాంతంలో ఏ పంటను పండించాలో వ్యవసాయ శాఖ నేటికీ ప్రకటించలేదని ఫలితంగా రైతాంగానికి తీవ్రనష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి సైదులు, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కంచర్ల నరసమ్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కొండేటి సంజీవరెడ్డి, పన్నాల లచ్చిరెడ్డి, వీరయ్య, సోమన్న, వీరనాయక్, అరుణోదయ జిల్లా నాయకులు బొల్లె వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

నాగారం : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త మోసాలకు పాల్పడుతున్నారని, అపరిచిత వ్యక్తులు ఫోన్‌లు చేసి తమ బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వరాదన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్‌లు వస్తే హెల్ప్‌లైన్ నంబర్ 1930, లేదా 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకయ్య, అప్సర్, ఎల్లయ్య, గ్రామస్తులు హుస్సేన్, వెంకన్న, భాను, చంటి, సురేష్, సైదులు, ఉప్పలయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



సూర్యాపేట టౌన్ : సంతకాలు సేకరిస్తున్న టీపీయూఎస్ నాయకులు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) నాయకులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. రెండో పీఆర్సీ నియమించి జూలై–1 నుంచి మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. కేజీబీవీ, గురుకులాల, టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీల వెంటనే చేపట్టి, జీఓ 317 బాధితుల సమస్యల పరిష్కరించాలని కోరారు. అన్ని పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా నియమించాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు మల్లెపాక రవీందర్, వేమ్ రవీందర్‌రెడ్డి, షేక్ ఉమర్, శ్రీను, ఎల్లయ్య, శ్రీనివాస్, హరీష్, రాజు, నవీన్, ప్రసాద్, మల్లయ్య, నరసింహ, భిక్షం, ఆంజనేయులు, వెలుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

సూర్యాపేటటౌన్ : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలే శరణ్యమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్ అన్నారు. బుధవారం టీపీయూఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అమరవాది బ్రహ్మచారి, జూలకంటి వెంకట్‌రెడ్డి, నాగరాణి, మురళీకృష్ణ, దీపాదేవి, ఇందిర, పద్మశ్రీ, విజయ్‌భాస్కర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలి

ఆత్మకూర్–ఎస్ : ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లను వెంటనే చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకుడు పేరం ముత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో (యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్) యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గుల్ల వెంకటయ్య, కరుణాకర్‌రెడ్డి, నర్సయ్య, వెంకన్న, జానయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్–ఎస్ : ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు



తుంగతుర్తి : బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న శ్రీనివాస్

పెన్‌పహాడ్ : గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు నిత్యం గ్రామంలోని వీధులను శుభ్రం చేసి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో పంచాయతీ వర్కర్లు తమ ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు అందించాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, నకిరేకంటి నర్సయ్య, ఎల్లమ్మ, రమణయ్య, మట్టయ్య, సైదులు, విజయ్‌కుమార్, గోపాల్, ఉపేందర్, విగ్నేష్, భిక్షం, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, పీఆర్సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బక్కయ్య, రాజు, శోభ, యాకయ్య, నాగయ్య, ప్రసాద్, నాగన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించి వారి సమస్యలను పరిష్కరించాలని బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై వివిధ పార్టీల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దండోలు తిరుపతి, జిల్లా నాయకుడు దాసరి శ్రీనివాస్, మండల ఇన్‌చార్జ్ చెరుకుపల్లి లక్ష్మణ్, న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, సీఐటీయూ మండల ఇన్‌చార్జ్ చెరుకు ఏకలక్ష్మి, కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, శ్రీశైలం, నాగులునాయక్ పాల్గొన్నారు.

చివ్వెంల : పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న కార్మికుల సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.సాగర్, కె.రాంబాబు, బి.కృష్ణనాయక్, మోహన్, సురేష్, పూలమ్మ, ఈదయ్య, గోపాల్, శంకర్, రవి, రాణి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

నూతనకల్ : గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు రూ.20వేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్‌ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ వర్కర్లు నిర్వహిస్తున్న సమ్మెలో పాల్గొని మాట్లాడారు. కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మద్దిరాల : పంచాయతీ కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 14 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని, వెంటనే వారిని రెగ్యులరైజ్ చేసి వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నాయని, సంక్షేమ బోర్డులో అనేక మంది కార్మికులు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నా నేటికి నిధులను విడుదల చేయలేదన్నారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షుడు మాదాసు మల్లయ్య, నాగెల్లి రామనర్సయ్య, జి.కళింగం, మరికంటి ఉపేందర్, ఎస్‌కే.అక్బర్, సుంచు అవిలయ్య, భిక్షం, శ్రీను, లింగరాజు, ఉపేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి (తుంగతుర్తి) : సమ్మెలో పాల్గొన్న గ్రామపంచాయతీ కార్మికులు




అర్వపల్లి : రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు



చివ్వెంల : సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

ఆత్మకూర్–ఎస్ : మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు 5నెలల్లో ఇళ్లు కట్టిస్తామని చెప్పి 14నెలలు అవుతున్నా పట్టించుకోవడంలేదని వెంటనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి అధికార పార్టీ నాయకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఇళ్లు కోల్పోయిన బాధితులతో కలిసి అఖిలపక్ష నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రోడ్డు విస్తరణకు తాము అడ్డుచెప్పకున్నా, అధికార పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి పోలీస్ బందోబస్తు నడుమ భయభ్రాంతులకు గురిచేసి ఇళ్లను కూల్చివేశారని, మంత్రి స్పందించి వెంటనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పందిరి మాధవ్‌రెడ్డి, పోరెండ్ల దశరథ, తంగెళ్ల వీరారెడ్డి, కొణతం ప్రతాప్‌రెడ్డి, పగిడి యల్లయ్య, బాధితులు కాతోజు వెంకన్న, రంగారెడ్డి, సీతమ్మ, గడ్డం పద్మ, చంద్రారెడ్డి, సుశీల తదితరులు ఉన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం



తుంగతుర్తి : హరితహారంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

తుంగతుర్తి : మానవ మనుగడకు మొక్కలే జీవనాధారని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో హరితహారంపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. మొక్కలపెంపకాన్ని చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారధి సభ్యులు గంట భిక్షపతి, మాగి శంకర్, వేముల శ్రవణ్, ఈర్ల సాయి, పల్స నిర్మల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, ఇందిరా ప్రియదర్శిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటింటికి మొక్కలు నాటి సంరక్షించాలి

అర్వపల్లి : హరితహారంలో భాగంగా ఇంటింటికి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అర్వపల్లి సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య అన్నారు. బుధవారం అర్వపల్లిలోని 365 హైవే వెంట మీడియన్లలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్యదర్శి మాగి నాగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన నాయకులు



అదనపు కలెక్టర్‌ను శాలువాతో సన్మానిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లా అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) బాధ్యతలు చేపట్టిన ఎ.వెంకటరెడ్డిని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పట్ల సావదానంగా ఉంటానని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా వద్దకు రావచ్చని, వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కలిసిన వారిలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే జానీమియా, దున్న శ్యామ్, జిల్లా నాయకులు ఎస్.ఆకాశ్ వర్మ, పి.అనంతరావు, సీహెచ్ అశోక్, బాలాజీనాయక్, కె.రమేష్, ఎ.కిషన్, క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటు మార్పిడికి దరఖాస్తు చేసుకోవాలి



శిక్షణలో మాట్లాడుతున్న ఆర్డీఓ రాజేంద్రకుమార్

ఆత్మకూర్–ఎస్ : ఓటర్లు నియోజకవర్గం, పోలింగ్ బూత్ మారినప్పుడు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ రాజేంద్రకుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్‌ఓల శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఎల్‌ఓలు ఓటు నమోదులో, సవరణలో సరైన సూచనల మేరకు మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. చనిపోయిన వారి ఓట్లను తప్పనిసరిగా తొలగించాలన్నారు. తప్పులు, అవకతవకలకు తావులేకుండా ఓటరు లిస్టు నమోదు చేయడంలో బీఎల్‌ఓలు కీలకంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ పుష్ప, డిప్యూటీ తహసీల్దార్ లాలూనాయక్, ఆయా మండలాల ఆర్‌ఐలు అంజయ్య, రమేష్, ఇంద్రకుమార్, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

మోదీ ఫాసిస్టు విధానాలపై ఉద్యమించాలి



కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : మోదీ ఫాసిస్టు విధానాలపై, నల్లచట్టాల రద్దుకై ఉద్యమించడమే పజ్జూరి కృష్ణారెడ్డికి ఘనమైన నివాళి ఘటించినట్లని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ నాయకుడు పజ్జూరి కృష్ణారెడ్డి 23వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పీడిత, అణగారిన వర్గాల కోసం చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాట వెలుగులో కృష్ణారెడ్డి ఉద్యమించాడని తెలిపారు. వారి ఆశయాల సాధనకు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, కారింగుల వెంకన్న, దశరథ, సయ్యద్ పాల్గొన్నారు.

డ్రైవర్ల కుటుంబాలకు బీమా అండ

మద్దిరాల : కార్మిక సంక్షేమ బీమా పథకాలు డ్రైవర్ల కుటుంబాలకు కొండంత అండగా ఉంటాయని బీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గ బాధ్యుడు గొడిచర్ల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బీమా పథకాలపై డ్రైవర్లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రైవర్ల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాదబీమా రూ.5లక్షల పథకంపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సహకారంతో నియోజకవర్గంలో 16,432 మంది డ్రైవర్లకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించినట్లు తెలిపారు. 27న మండల కేంద్రంలో నిర్వహించే ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ సమావేశానికి డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విరాళం అందజేత

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన భవన నిర్మాణానికి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య బుధవారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పద్మారెడ్డి, సుదర్శన్‌రావు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని రాజానాయక్ తండాకు చెందిన మాలోతు హరిలాల్ గేదె విద్యుదాఘాతంతో బుధవారం మృతి చెందింది. పొలంలో ఎల్‌టీ లైన్ తీగ తెగి కిందపడటంతో ప్రమాదవశాత్తు గేదె తాకి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.50 వేలు ఉంటుందని బాధితుడు వాపోయారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నాగారం : మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని పంపిణీ చేసి, పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 23ఏళ్ల క్రితం ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు సర్వే నం 9లో 6ఎకరాల ఇళ్ల స్థలాన్ని కొనుగోలు చేసి నేటికి ఇవ్వలేదన్నారు. ఆ స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సంఘం నాయకులు కండె భిక్షం, మొల్కపురి పుల్లయ్య, పరందాములు, పద్మ, మహేశ్వరి, లక్ష్మి, శ్రీను ఉన్నారు.

సభను జయప్రదం చేయాలి

తుంగతుర్తి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 24న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేటలో సీఎం కేసీఆర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభిస్తారని, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, రాములు, వెంకటేశ్వర్లు, రామచంద్రారెడ్డి, సాయిలు, గోపాల్‌రెడ్డి, యాదగిరి ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అర్వపల్లి : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ ఆవాసం గోపాల్‌రెడ్డినగర్‌లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై కళాకారులు ఆట పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక పాల్గొన్నారు.